మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# మత్తు పదార్థాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి

### నిరంతర తనిఖీలు చేపట్టాలి.. అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



సమీక్షలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 31 ప్రభాతవార్త :** జిల్లాలో మత్తు పదార్థాల వ్యసనాన్ని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పోలీసు, విద్య, ఎక్సైజ్, మహిళా శిశు సంక్షేమ, డ్రగ్ కంట్రోల్, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని నియంత్రించేందుకు శాఖల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ అధికారులు ఈఏడాది ఇప్పటివరకు 1.1 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి సహా ఇతర హానికర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు వాహనాల తనిఖీలు, నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు వివరించారు. విద్యా శాఖ అధికారులతో మాట్లాడిన అదనపు కలెక్టర్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఇంజినీరింగ్ కళాశాలలు, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మత్తుపదార్థాల వ్యసనానికి వ్యతిరేకంగా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రభుత్వ వాహనాలపై నినాదాలతో కూడిన స్టిక్కర్లు

## ఏపీకే ఫైళ్లను ఓపెన్ చేయొద్దు

- నూతన సంవత్సరం వేడుకల
- వేళ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- శుభాకాంక్షల పేరుతో వచ్చే మెసేజ్ ఓపెన్ పట్ల జాగ్రత్త
- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి వెల్లడి



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 31 ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు పేరుతో వస్తున్న ఏపీకె ఫైల్స్ ఓపెన్ చేసి ఇబ్బందుల్లో పడద్దని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా ప్రజలలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు సైబర్ నేరాలపై హెచ్చరిక వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ నూతన సంవత్సరం శుభాకాంక్షల పేరుతో మనకు తెలిసిన వ్యక్తుల నుంచైనా, అపరిచితుల నుంచైనా వచ్చే మెసేజీలలో ఎపికె ఫైళ్ల జతచేసి పంపే అవకాశం ఉందని, వాటిని ఓపెన్ చేయడం వల్ల ప్రజలు సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఉన్నట్లు హెచ్చరించారు. ప్రత్యేకంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు" వంటి సందేశాలతో పాటు ఎపికె ఫైల్ లేదా లింక్ వచ్చినట్లయితే వాటిని వెంటనే ఓపెన్ చేయకుండా పరిశీలించాలని సూచించారు. అలాంటి ఫైళ్లను ఓపెన్ చేస్తే మొబైల్ ఫోన్‌లోని వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా, జాగ్రత్తగా జరుపుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.



## కోటి ఆశలతో.. కొత్త ఏడాదిలోకి..

- కాల గమనంలో మరో ఏడాది..
- హ్యాపీ న్యూ ఇయర్ అంటూ 2026కు గ్రాండ్ వెల్కమ్
- అర్ధరాత్రి 12గంటలకు కేక్ కటింగ్స్
- మద్యం ప్రియులు ఫుల్ చిల్..
- రంగుల ముగ్గులు ఆటలతో మహిళల జోష్
- చెడును వదిలి.. మంచి వైపు కదిలి..

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 31 ప్రభాతవార్త :** కాలగమనంలో మరో ఏడాది కలిసిపోయింది. గిర్రున తిరిగే కాలచక్రంలో 2025వ సంవత్సరం చరిత్ర పుటల్లోకి వెళ్లిపోయింది. 2026వ సంవత్సరం రానే వచ్చేసింది. గడిచిపోయిన సంవత్సరానికి వీడ్కోలు చెప్తూ.. 2026వ ఏడాదికి స్వాగతం పలుకుతూ గ్రాండ్ వెల్కమ్ చెప్పేశారు. నూతన ఉత్సాహంతో కేరింతల నడుమ కేకులు కట్ చేస్తున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. ఈ ఏడాదంతా మంచి జరగాలని ఆకాంక్షి స్తూ పరస్పర పలకరింపులు, వాట్సాప్ మెసేజ్‌లు బుధవారం అర్ధరాత్రి నుంచే మొదలయ్యాయి.

**కొత్త ఆశలు, ఆకాంక్షలు.. ఆశయాలు..**

కొత్త సంవత్సరంలో కొత్త ఆశలతో పాటు ఆకాంక్షలు ఆశయాలను పెట్టుకొని ముందుకు సాగాలని సూచిస్తున్నారు. నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న వేళ కొత్త ఆశలు మొలకెత్తాయి. అందుకు తగ్గట్టే ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. ఈ ఏడాది వ్యాపారంలో విస్తరించాలని, వృద్ధిచెందాలని కొందరు.. ఉపాధి, ఉద్యోగాలు సాధించాలని మరికొందరు.. ఉద్యోగోన్నతి, పదోన్నతులు చేపట్టాలని ఇంకొందరు.. తమ కష్టనష్టాలు తీరాలని ఇంకొందరు ఆకాంక్షి ంచడం నూతన సంవత్సరం మొదలైన వేళ షరా మామూలే. గతఏడాదిలో ప్రమాదాలు ప్రజలను వెంటాడాయి. మానవ సంబంధాలు మంట కలిసేలా కొందరు కామాంధుల ఆకృత్యా లు, మూర్ఖుల నిర్ణయాలు వారి జీవితాల్లో చీకట్లు నింపాయి. గతఏడాది అతి భారీ వర్షాలకు రైతన్నలు ఇబ్బందులు పడి పంటనష్టం జరిగింది. వరిపంట చేతికందిన సమయంలో కురిసిన భారీవర్షాలతో రైతులు కష్టనష్టాలను చవిచూశారు. ప్రభుత్వ విధానాలతో పలు రకాల వ్యాపా రులు, వృత్తిదారులు తమ ఉనికిని కోల్పోయే పరిస్థితి దాపురించింది. ఈ నేపథ్యంలో కొత్త సంవత్సరంలోనైనా తమ సమస్యలు పరిష్కారం కావాలని ఉద్యోగులు, ప్రకృతి కరుణించాలని, ఇప్పటికే జరిగిన నష్టాల నుంచి గట్టెక్కించేందుకు ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు. నూతన సంవత్సరంలోకి అడుగితున్న వేళ ప్రతి ఒక్కరిలోనూ కొత్త ఆశలు, ఆలోచనలు, కొంగొత్త ఆకాంక్షలు మనసులో మెదలడం సహజమే. నూతన సంవత్సర మొదలు కాగానే ఏడాది పొడవునా తమ ఎదుగుదలకు, ఆలోచనలకు ఆటకంగా మారుతున్న అలవాట్లను వదిలించుకోవాలని, సవాళ్లను ఎదుర్కోవాలని చాలా మంది భావిస్తారు. మరికొందరు కొంగొత్త ప్రణాళికలు రూపొందించుకుని, కార్యసాధన కోసం కంకణ బద్దులయ్యేందుకు సన్నద్ధమవుతున్నారు. సాదాసీదాగా సాగి పోతున్న జీవితంలో నూతన సంవత్సరం కొత్త జోష్ నింపాలని కొందరు కోరుకుంటారు. ఈ మాటకొస్తే..కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్నామనే ఆలోచనలు ముఖ్యంగా కుర్రకారులో ఒకింత నూతనోత్తేజాన్ని గతంతో పోలిస్తే నూతన సంవత్సర వేడుకలు కొత్త పుంతలు తొక్కుతు న్నాయి. గ్రీటింగు,

–మిగతా4లో..




**వైన్ షాప్‌ల వద్ద బారులు..**

ఇక మందుబాబుల హడావుడి అంతా ఇంతా కాదు.. అర్ధరాత్రి 12 దాకా వైన్ షాపులు ఓపెన్ చేసేందుకు ప్రభుత్వం ఛాన్స్ ఇవ్వడంతో మద్యం దుకాణాల వద్ద బారులు తీరారు. అర్ధరాత్రి దాటాక బైక్ రైడింగ్‌లతో వాహనదారులను ప్రజలను కొంత ఇబ్బందులకు చేశారు. ఏదైనా ఈ హడావుడి ఈ ఒక్కరోజే.



సైన్స్ ఎక్స్‌పో ప్రారంభిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

## నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తా

### పట్టణంలో ఊపందుకున్న పలు అభివృద్ధి పనులు

### సైన్స్ ఎక్స్‌పో ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణ ప్రగతికి క్రీడా పశుసంవర్ధక శాఖమంత్రి వాటి శ్రీహరి మక్తల్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పట్టణంలోని అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠం చేస్తామని మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. రహమానీయా కాలనీ నుండి గుర్లపల్లి, వనాయకుంట గ్రామాలకు వెళ్లే రోడ్డును మూడు కోట్ల నిధులతో సిసి రోడ్ నిర్మాణం పనులను ప్రారంభించారు. గత 15 సంవత్సరాలుగా ఈ రోడ్డు దుస్థితిని ఎవరూ గుర్తించలేదని మేము ప్రజల కష్టాన్ని గుర్తించి 3 కోట్ల రూపాయలను సీసీ రోడ్ నిర్మాణం పనులు చేపట్టామని మంత్రి వాకిలి శ్రీహరి అన్నారు. మక్తల్ అభివృద్ధి కొరకు సలహా సూచనలు ఇస్తే బాగుంటుందని అనవసరమైన ఆటంకం కలిగించే విధంగా కేసులు వేసుకోకుండా అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. మక్తల్ నియోజకవర్గం ఎన్నో ఏళ్లుగా అభివృద్ధిలో వెనకపడిపోయినందున అభివృద్ధికై నడుంబించి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం మక్తల్ పట్టణంలో ఓ ప్రవేట్ పాఠశాలలో లోసైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రికి విద్యార్థినిలు పూలు ఇచ్చి ఘన స్వాగతం పలికిన విద్యార్థులుసైన్స్ ఎక్స్ పో సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వస్తువులు పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించి విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండి పేరు ప్రతిష్టలు సాధించాలని మంత్రి వాకిటి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ.రవికుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, శాలం రహమానియా కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



డాటా ఎంట్రీ ఆపరేటర్ పై కేసు నమోదు చేయాలని ఎస్ఐకి ఫోన్ ద్వారా ఆదేశిస్తున్న జాయింట్ కలెక్టర్

## డాటా ఎంట్రీ ఆపరేటర్‌పై కేసు నమోదు చేయండి

### ఎస్సైకి ఆదేశించిన జాయింట్ కలెక్టర్ కిమ్యా నాయక్

**వీపనగండ్ల డిసెంబర్31, ప్రభాతవార్త:** ఐకెపి వరి కొనుగోలు కేంద్రంలో డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న జగదీష్‌పై వచ్చిన ఆరోపణలు దృష్టిలో ఉంచుకొని ఆయనపై కేసు నమోదు చేయాలని డిప్యూటీ కలెక్టర్ నాయక్ వీపనగండ్ల ఎస్ఐ కె రాణికి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. బుధవారం నాడు మండలంలోని గోపాల్దిన్నె గ్రామానికి ఆయన వచ్చి రైతులతో మాట్లాడి చర్చించారు వడ్లు కొనుగోలు చేయకుండానే అక్రమాలకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు ఆ గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత ఆయనను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో ఊరికే ఉండేది లేదు అని కఠినంగా వ్యవహరించడం –మిగతా4లో..



రైస్‌మిల్లును తనిఖీ చేస్తున్న అదనపు రెవెన్యూ ఖీమ్యా నాయక్

## ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్

**శ్రీరంగాపూర్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** అదనపు కలెక్టర్ జిల్లాలోని శ్రీరంగాపూర్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను రైస్ మిల్లులను బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శ్రీరంగాపూర్ మండలం కంబాలపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైస్ మిల్లును సందర్శించి మిల్లులోని సౌకర్యాలను ధాన్యం నిల్వ సామర్థ్యాన్ని పరిశీలించి మిల్లు యజమానులకు సీఎంఆర్ ధాన్యం దించుకోవడంపై తగిన సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని తేమ శాతం పరీక్షించిన వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. రైతుల ఖాతాలో ధాన్యం డబ్బులు సకాలంలో జమ అయ్యేలా ఇంఛార్జిలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్, రెవెన్యూ సిబ్బంది, సెంటర్ ఇంఛార్జిలు, అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సర్పంచులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

- పార్టీలకతీతంగా గ్రామాల్ని అభివృద్ధి పర్చండి
- వార్డుల అభివృద్ధికి నిధులిచ్చి సహకారమందిస్తా
- కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే తాటతీస్తా



భూత్పూర్‌లో సర్పంచుల ఆత్మీయ సమ్మేళన,సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని, పార్టీలకతీతంగా తమ పంచాయతీల పరిధుల్లో వార్డుల సమస్యలు తీర్చాలని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి (జీఎంఆర్) సర్పంచులకు పిలుపునిచ్చారు. బుధవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని కేవీఎన్ ఫంక్షన్ హాల్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల మండలాల వివిధ గ్రామాల నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల ఆత్మీయ సమ్మే ళనం, సన్మాన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు సంజీవ్‌ముదిరాజ్, జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్‌స్వర్ణసుధాకర్‌రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌రెడ్డి, ఈ సన్మాన సభకు దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజాపాలన నిర్వహిస్తోందని, రెండేళ్లలో తాము చేపట్టిన అభివృద్ధి పనులు నచ్చి కాంగ్రెసేతర నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు తమ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డుసభ్యులు గ్రామాలఅభివృద్ధికి పాటుపడుతూ, గ్రామాల్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని సూచించారు. రెండేళ్లుగా రాష్ట్రంలో తమ ప్రభుత్వ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్, బీజేపీలు అవాక్కులు, చవాక్కులు పేలు తున్నాయ ని, తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై పరోక్షదా డులకు పాల్పడుతున్నారని, తమ పార్టీ కార్యకర్తల జోలి కొస్తే ఊరుకునేదిలేదని – మిగతా4లో..



సమ్మేళనానికి హాజరైన మూడు మండలాల ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,కాంగ్రెస్ ముఖ్య నాయకులు

## డిండి ఎత్తిపోతల పథకం భూసేకరణ

### - పునరావాస పనులను వేగవంతం చేయాలి, - నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** డిండి ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన ప్యాకేజీ-1, ప్యాకేజీ-2 రిజర్వాయర్లకు సంబంధించిన భూసేకరణతో పాటు పునరావాస-పునర్వాస (ఆర్ అండ్ ఆర్) కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ, భూసేకరణ, ఇరిగేషన్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిండి ఎత్తిపోతల పథకం పరిధిలో ప్యాకేజీ-1, ప్యాకేజీ-2 లకు చెందిన వెల్దండ, చారకొండ మండలాల పరిధిలో ఉన్న గ్రామాల్లో రిజర్వాయర్ల భూసేకరణ, పరిహారం చెల్లింపు, అవార్డు ప్రక్రియలు, అలాగే పునరావాస కేంద్రాల ఏర్పాటు పనుల ప్రగతిని సమీక్షించారు. ప్యాకేజీ 1లో వంగూరు మండల పరిధిలో ఉన్న సర్వారెడ్డిపల్లి, గాజర, ఉప్పల్‌పహాడ్, డిండి చింతలపల్లి, ఉల్పర, మిట్ట సద్దగుడు, ఉమ్మాపూర్ గ్రామాల్లో భూసేకరణకు సంబంధించి 995.39 ఎకరాల భూ సేకరణ పూర్తి చేయడం జరిగిందని, నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టు పనుల నిర్వహణకు ఏలాంటి అడ్డంకులు లేకుండా వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్యాకేజీ 2 లో చారకొండ, వెల్దండ మండలాల పరిధిలో ఉన్న శేరిఅప్పారెడ్డిపల్లి, కమలాపూర్,



భూ సేకరణ వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

గోకారం, ఎర్రవల్లి గ్రామాల్లో 2144.16 భూ సేకరణ పనులను ఇదివరకే పూర్తి చేయడం జరిగిందని, బ్యాలెన్స్‌గా మిగిలి ఉన్న 51 ఎకరాల భూమిని వెంటనే పూర్తి చేయాలని ఆర్డీఓను ఆదేశించారు. పూర్తి చేసిన భూ సేకరణలో నీటిపారుదల అధికారులు పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ముంపుకు గురవుతున్న గ్రామాల పునరావాస చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. డిండి ఎత్తిపోతల పథకం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సాగునీటి ప్రాజెక్ట్ అని, భూసేకరణ లేదా పునరావాస పనుల్లో జాప్యం వల్ల ప్రాజెక్ట్ పనులు ఆలస్యమయ్యే అవకాశముందని తెలిపారు. భూసేకరణకు సంబంధించి మిగిలి ఉన్న పరిహార చెల్లింపులు, సమ్మతి అవార్డులు, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ మరియు భూసేకరణ అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల విషయంలో నిర్వాసిత కుటుంబాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రహదారులు, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ, కమ్యూనిటీ హాల్స్ వంటి మౌలిక వసతులు పూర్తి చేసిన తర్వాతే నిర్వాసితులను అక్కడికి తరలించాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, కాలానుగుణ నివేదికలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. నిరక్ష్యం లేదా అనవసర జాప్యం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిండి ఎత్తిపోతల పథకం కింద ప్రభావితమైన ప్రతి కుటుంబానికి న్యాయమైన పరిహారం, సముచిత పునరావాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం ముంపుకు గురవుతున్న ఎర్రవల్లి గ్రామ పునరావాసానికి కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సమీక్ష సమావేశంలో కల్వకుర్తి ఆర్డీఓ జనార్ధన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ రెడ్డి, వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్, చారకొండ తహసిల్దార్ ఉమా, నీటిపారుదల శాఖ అధికారులు రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు సమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, భూసేకరణ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన అనిరుధ్‌రెడ్డి

### తన పుట్టినరోజు సందర్భంగా

### శుభాకాంక్షలు తెలిపిన రేవంత్‌రెడ్డి

### కేక్ తినిపించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

**జడ్చర్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త :** పుట్టినరోజు సందర్భంగా నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా, ఆర్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కూడా ఎమ్మెల్యే కలువగా ఆయన ఆప్యాయంగా మిఠాయి తినిపించి అనిరుధ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## సిపిఎస్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**అమరచింత డిసెంబర్ 31, ప్రభాతవార్త:** సిపిఎస్ ఉద్యోగుల సంఘం 2026 నూతన క్యాలెండర్‌ను అమరచింత మండల ఎంపీడీవో, శ్రీనివాసులు, బుధవారం అమరచింత ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులు సిపిఎస్ విధానాన్ని వ్యతిరేకించి పాత పెన్షన్ విధానాని అమలుకై ఉద్యోగ సంఘాలు ఐక్యంగా పోరాడాలని ఆయన కోరారు. సిపిఎస్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు రమేష్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, ఎండి గౌస్, మండల ఎంపీఓ నరసింహయ్య, జూనియర్ అసిస్టెంట్లు రామాంజనేయులు, ఆదిత్య, రవి, చంద్రకళ, రఘుపతి రెడ్డి, రఘు ఉద్యోగులు పాల్గొన్నారు.


ఎంపీడీవో కార్యాలయంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

## విద్యార్థులకు నాణ్యమైన,విద్య భోజనం అందించాలి

**పాఠశాలను సందర్శించి,విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించిన**

**పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి**

**గద్వాల,మల్దకల్ డిసెంబర్ 31. ప్రభాతవార్త:** మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి పాఠశాలను బుధవారం గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి సందర్శించారు... పాఠశాల నందు భోజనశాల ఏర్పాటు, నేలపై బండలు, మోలిక వసతులు మరమ్మత్తు పనులు చేయించాలని విద్యార్థులు సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో త్వరితగతిన సమస్యను పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు,మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు సర్పంచ్ శిరీష వడ్డించడం జరిగింది.అనంతరం ఆమె మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకం పోషకాహారంతోకూడిన నాణ్యమైన భోజనం పెట్టాలని పాఠశాల వంట సిబ్బందికి,ఉపాధ్యాయ సూచించారు.వీరివెంట ఉపసర్పంచ్ లక్ష్మి నర్సింహులు,ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి,అంగన్ వాడీ టీచర్ ప్రశాంతి, వార్డ్ సభ్యులు ఉప్పరి శివ, సవారీ, వెంకటేష్, గ్రామస్థులు అశోక్, కురువ నర్సింహులు, హంపయ్య, ప్రభాకర్, ప్రశాంత్, ఉల్వ నర్సింహులు తదితరులు ఉన్నారు.


విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న సర్పంచ్

## ఘనంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నవాబుపేట, డిసెంబరు 31 ప్రభాతవార్త :** నవాబుపేట మండల కేంద్రంలో జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి 45 వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అధిక సంఖ్యలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, గ్రామ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలసమక్షంలో భారీ కేకును కట్ చేసి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి 45వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ జై అనిరుధ్ రెడ్డి నినాదాలతో భారీగా టపాసులు పేల్చి వారి అభి మానాన్ని చాటుకున్నారు.ఈసందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో మండలానికి భారీ నిధులు సమకూర్చారని పల్లెల్లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు సిసి రోడ్లు అండర్ డ్రైనేజీలతో పాటు పలు గ్రామాలకు బీటీ రోడ్లు రైతులకు ట్రాన్స్ఫార్మర్స్, అభివృద్ధి పథకాలు, ప్రత్యేకంగా నవాబుపేట మండలానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చొరవ తీసుకొని మండలానన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులతో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నూతన సర్పంచులు, ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ పాఠశాలలకు శివ స్వాముల చేయూత

**నారాయణ పేట, డిసెంబరు 31 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని పాతపేట్ వీధికి చెందిన శివ భక్తుడు నరేష్ జయంతిని శివ స్వాముల ఆధ్వర్యంలో గురుస్వాములు, శివ స్వాములు ఘనంగా నిర్వహించారు. ప్రస్తుతం మన మధ్య లేకున్న నరేష్ సేవలను స్మరించుకుంటూ ఆయన జయంతి సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు ఈసందర్భంగా మండలంలోని తిప్రస్‌పల్లి, ఊట్కూర్ సీపీఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఒకటవ తరగతి విద్యార్థులకు పలకలు, బలపాలు,వాల్‌పోస్టర్లు పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు ప్రభులింగం, భీమ్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర్ రెడ్డి, గుర్నాథ్, సర్పంచ్ రేణుక భరత్, ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, తిప్రస్పల్లి గ్రామ సర్పంచ్ విజయ లక్ష్మి నరసింహ,ఊట్కూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విఘ్నేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సూర్యప్రకాశ్ రెడ్డి,ఉపాధ్యాయులు, శివ స్వాములు పాల్గొన్నారు.


విద్యార్థులకు వాల్‌పోస్టర్లు అందజేస్తున్న శివస్వాములు, గురుస్వాములు

## మొక్కజొన్న లారీల పట్టివేత

**రూ.17 వేలు జరిమానా, ఎస్సై ఓబుల్ రెడ్డి వెల్లడి**

**చిన్న చింతకుంట ,డిసెంబరు 31 ప్రభాతవార్త :** ఎలాంటి పన్నులు చెల్లించకుండా రెండు లారీలలో మొక్కజొన్న తరలిస్తున్న వాహనాలను పట్టుకొని జరిమానా విధించినట్లు స్థానిక ఎస్సై ఓబుల్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని లాల్ కోట చౌరస్తాలో బుధవారం అర్ధరాత్రి పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు చేస్తుండగా మొక్కజొన్నను రవాణా చేస్తున్న రెండులారీలను ఆపి పర్మిషన్ అడగగా తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు చెల్లించకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు నుంచి నారాయణపేట, మక్తల్ ప్రాంతాలకు ఒక్కొక్క లారీలో 30 టన్నుల మొక్కజొన్నను రవాణా చేస్తున్నారని తెలిసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా మొక్కజొన్నను రవాణా చేస్తున్న లారీలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు అప్పగించగా రెండు లారీలకు 17 వేల రూపాయలు జరిమానా విధించారు. లారీల యజమానులు జరిమానాలను చెల్లించి తమ లారీలను తీసుకెళ్లినట్లు ఎస్సై తెలిపారు.


మొక్కజొన్న రవాణా చేస్తున్న లారీలు

## మృతుడి కుటుంబానికి జెకె ట్రస్ట్ ఆర్థిక సహాయం

**నవాబుపేట,డిసెంబరు 31 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కుమ్మరి రంగయ్య మరణించిన వార్త తెలుసుకున్న జెకె ట్రస్టు రంగయ్య మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ బుధవారం వారి కుటుంబ సభ్యులకు దశదినకర్మకు గాను జెకె ట్రస్ట్ కుటుంబ సభ్యుల ద్వారా 25 కిలోల బియ్యం, రూ. 5000ల ఆర్థిక సహాయము అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగయ్య సామాజిక సంస్కృతిక, దైవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరి వానిగా మెలిగే వారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో జెకె ట్రస్ట్ డైరెక్టర్ నరసింహ చారి, సభ్యులు పుట్ట ఆంజనేయులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


మృతుడి కుటుంబానికి
ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## అభివృద్ధికి అడ్డుపడకుండా సహకరించండి: మార్కెట్ కమిటీ చైర్మన్

**ఆత్మకూర్ డిసెంబర్ 31,ప్రభాతవార్త:** గడచిన పది సంవత్సరాలుగా ఆత్మకూరు అభివృద్ధిని పట్టించుకోని నాయకులు ప్రస్తుత మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రతిపక్ష నాయకులు సహకరించాలని అభివృద్ధికి అడ్డుపడకుండా సూచనలు ఇవ్వాలని ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా విజ్ఞప్తి చేశారు. బుధవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తులసిరాజు యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ అభివృద్ధి వైపు ఒక్కొక్క అడుగు వేస్తున్న ఆత్మకూరు పట్టణం రాబోయే మరి కొద్ది రోజుల్లో అభివృద్ధి చేసేందుకు రెండు కళ్ళు కూడా సరిపోయిన విధంగా తమ నాయకుడు వందల కోట్ల నిధులు వెచ్చిస్తున్నారని వారు అన్నారు. గడచిన పది సంవత్సరాల కాలంలో మక్తల్ నియోజకవర్గం పేరు కూడా అసెంబ్లీలో చర్చించని నాయకులు ప్రస్తుతం అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న రాష్ట్ర మంత్రిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ మార్ఫింగ్ ఫోటోలతో తప్పుడు ప్రచారం చేయడం ఇకనైనా మానుకోవాలని వారు హితోపలికారు. 123 కోట్ల నిధులతో కృష్ణా నదిపై నిర్మిస్తున్న అదనపు కొత్త వంతెన నిర్మాణం ద్వారా ఆత్మకూరు రూపురేఖలు మారిపోనున్నాయని అంతేకాకుండా ఆత్మకూరు పట్టణంలో గత ఐదు దశాబ్దాల కిందట నిర్మించిన మార్కెట్ కమిటీ కార్యాలయం శిలావస్థకు చేరుకున్న విషయాన్ని మంత్రి దృష్టికి తేవడంతో తక్షణమే స్పందించి నూతన కార్యాలయ భవన నిర్మాణానికి 85 లక్షల రూపాయలను విడుదల చేయించిన ఘనత తమ నాయకుడికే దక్కుతుందని వారు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించిన విధంగానే రాబోయే మున్సిపల్ మరియు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రజలు తమకు సంపూర్ణ సహకారం అందించాలని అభివృద్ధి విషయంలో మాత్రం తమన్న నిలదీసి అడిగే ధైర్యం ప్రజలకు మాత్రమే ఉందని ప్రతిపక్ష నాయకులకు ఎంత మాత్రం లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు కాంగ్రెస్ నాయకులు దామోదర్, నాగేష్, బోయ రాజు, గాలి పంపు శ్రీనివాసులు,, నర్సింహులు, గడ్డమీది అశోక్, వెంకటన్న, రాజు తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో
విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్

## ఘనంగా మండల తపస్ కార్యవర్గ సమావేశం

**నారాయణపేట, డిసెంబరు 31 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ఊట్కూర్ మండల తపస్ కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు కుంటిమారి కృష్ణ అధ్యక్షతన స్థానిక సీపీఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి తపస్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కో-కన్వీనర్ గుంపు బాల్ రాజ్, పేట జిల్లా పూర్వ అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి, నూతన జిల్లా అధ్యక్షులు నరసింహులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వారు మాట్లాడుతూ ఇతర ఉపాధ్యాయ సంఘాలతో పోలిస్తే తపస్ భిన్నమైన సంఘమని, ఉపాధ్యాయ సమస్యలతో పాటు విద్యార్థుల్లో జాతీయ భావాలు పెంపొందించడమే లక్ష్యంగా పనిచే స్తోందని అన్నారు. భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపాలనే సంక ల్పంతో తపస్ నిరంతరం సేవలందిస్తోందని కొనియాడారు. ఉపాధ్యా య సమస్యల పరిష్కారంలో తపస్ పోరాట పటిమను చూసి జిల్లాలో ఉపాధ్యాయుల్లో విశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తపస్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు. మండల అధ్యక్షులుగా కుంటిమారి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గోపాల్, గౌరవ అధ్యక్షులుగా రాంచంద్రయ్య, కోశాధికారిగా రమేష్‌ను ఎన్నుకున్నారు. అలాగే మండల సమన్వయకర్తలుగా రవీందర్ నాయక్, ఉపా ధ్యక్షులుగా తిరుపతి నాయక్, ప్రతిభ, శిరీష, మహిళా కార్యదర్శులుగా కల్పన, వసుంధరలను నియమించారు. అనంతరం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులు నరసింహ, రవీందర్‌లను అలాగే మండల విద్యా వనరుల కేంద్ర సిబ్బంది, సీఆర్పీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


జిల్లా నూతన అధ్యక్ష,
కార్యదర్శులు నరసింహ, రవీందర్‌లను సన్మానిస్తున్న దృశ్యం

## శాసనపల్లి గ్రామంలో ఉచిత కూరగాయల నారు పంపిణీ

**నారాయణ పేట డిసెంబర్ 31 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా శాసనపల్లి గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కూరగాయలు సాగు చేసేరైతులకు ఉచితంగా కూరగాయలనార్లు పంపిణీ చేశారు. దరఖాస్తు చేసుకున్న రైతులకు ప్రభుత్వనర్సరీల ద్వారా అధిక దిగుబడినిచ్చే టమాటా,వంకాయ, మిర్చి నారును అందజేశారు. భారతీయ కిసాన్ సంగ్ నారాయణపేట జిల్లా రాష్ట్ర జోనల్ కార్యదర్శి వేంకోబా సంగం తరఫున జాజాపురం రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వం ప్రతిఎకరాకు రూ.9,600విలువైన నార్లను నేరుగా రైతులకు అందిస్తోందని తెలిపారు కూరగాయల సాగు ద్వారా రైతులు ఆర్థికంగా లాభపడే అవకాశముందని ఉద్యాన శాఖ అధికారులు వివరించారు.ఉద్యాన శాఖ డీడీ సాయిబాబా, హెచ్ఓ హర్షవర్ధన్ రెడ్డి రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శాసనపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గణప్ప శ్రీనివాస్ రైతులను సంఘటితం చేసి ప్రభుత్వ పథకాలు గ్రామానికి తీసుకువస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జాజాపురం సర్పంచ్ డా. సంగీత, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు కోట్ల రవీందర్ రెడ్డి చేతుల మీదుగా సుమారు రూ. 80,000 కూరగాయల నారును ఉచితంగా పంపిణీ చేశారు.శాసనపల్లి గ్రామంలో మొత్తం 17 మంది రైతులకు రూ.1,60,000 విలువైన కూరగాయల నారును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీకేఎస్ నాయకులు, ఎఫ్‌పీఓ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


రైతులకు కూరగాయల నారు అందజేస్తున్న దృశ్యం

## యాసంగి అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి

**నారాయణపేట,డిసెంబరు31 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో ప్రస్తుత యాసంగి(రబీ)సీజన్‌కు అవసరమైన పంటలసాగుకు సరిపడా యూరియానిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లావ్యవసాయ అధికారి ఎం.జె.జాను సుధాకర్ తెలిపారు. రైతులు యూరియా కొరతపై ఎలాంటిఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ఎరువుల పంపిణీ సాఫీగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకున్నామని చెప్పారు.అన్ని సహకారసంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా సహా ఇతర ఎరువులు అందుబాటులో ఉంచామని తెలిపారు.ప్రస్తుతం నారాయణపేట మక్తల్,కోస్గి,కృష్ణ,ఊట్కూర్ సహా అన్నిమండలాల్లో అవసరానికి తగిన మేరకు యూరియా నిల్వలు ఉన్నాయని వివరించారు. యూరియాతో పాటు డీఏపీ,ఎంఓపీ కాంప్లెక్స్ ఎరువులుకూడా జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయని పేర్కొన్నారు.ఎరువుల పంపిణీ కేంద్రాల్లో కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులు వచ్చిన వెంటనే ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు . ప్రభుత్వం రైతుల అవసరాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో యూరియాను జిల్లాకు కేటాయిస్తోందన్నారు. యూరియా పంపిణీ ప్రక్రియను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ లోటుపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులు ఒకేసారి అధికంగా యూరియా కొనుగోలు చేయకుండా అవసరానికి సరిపడా మాత్రమే వినియోగించాలని సూచించారు. యూరియా సరఫరాలో సమస్యలు ఎదురైతే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా లేదా అధిక ధరలకు అమ్మినా కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు.


యూరియా నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

## బంగ్లాదేశ్‌లో హత్యలకు బాధ్యులను కఠినంగా శిక్షించాలి

**నారాయణపేట,డిసెంబరు 31 ప్రభాతవార్త :**బంగ్లాదేశ్‌లో హిందువులను హత్యచేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించేలా భారత విదేశాంగ శాఖ చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. షేక్ హసీనా ప్రభుత్వం పతనం అనంతరం హిందువులపై దాడులు తీవ్రంగా పెరిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొహమ్మద్ యూనస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హిందూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాలేజీ ప్రిన్సిపాళ్లపై బెదిరింపులు, దాడులు జరిగాయని తెలిపారు. హిందువులపై అసత్య ఆరోపణలు మోపుతూ హత్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. అమృత్ మొండల్, దీపూ చంద్రదాస్‌లను కొట్టి చంపిన ఘటనలు, అలాగే బజేంద్ర బిశ్వాస్‌ను తుపాకీతో కాల్చి హత్య చేసిన ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఈ దాడులను ప్రతి భారతీయుడు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ విషయాన్ని భారత ప్రభుత్వం ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి దృష్టికి తీసుకెళ్లి, హిందువుల హత్యలకు బాధ్యులైన వారికి తగిన శిక్ష పడేలా చూడాలని ఆయన కోరారు.


సామాజిక
కార్యకర్త హెచ్. నర్సింహా


సర్పంచును సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

## సర్పంచుకు ఘనంగా సన్మానం

**ఉప్పునుంతల, డిసెంబరు 31 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ సర్పంచ్‌గా చింత గాళ్ళ శ్రీనివాసులు ఎన్నిక కావడంతో ప్రభుత్వ సంస్థల్లో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ప్రాథమిక వైద్యశాల అధికారిణి డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది స్థానిక సర్పంచ్ ను ఘనంగా సన్మానించారు. అదే విధంగా కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రిన్సిపల్ సైదా ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచు శ్రీనివాసులు మాట్లాడుతూ స్థానిక అధికారుల సహకారంతో గ్రామాభివృద్ధికి తమ వంతు పాటు పోరాడుతానని, స్థానికులు తమ సమస్యల పట్ల సహకరించాలని ఆయన కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, స్థానిక వైద్యాధికారిణి డా. స్వప్న, కస్తూర్బా ప్రిన్సిపాల్ సైదా, వైద్య సిబ్బంది, కస్తూర్బా కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తిపారవశ్యంతో గిరి ప్రదక్షణ


శ్రీ కురుమూర్తి గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

**చిన్న చింతకుంట, డిసెంబరు 31 ప్రభాతవార్త :** భక్తుల కోరికలు తీర్చే శ్రీ కురుమతి స్వామి గిరి ప్రదక్షణ భక్తి పార్వశంతో కొనసాగింది. ఈ సందర్భంగా కొండ దిగువన ఏర్పాటుచేసిన సమావేశంలో విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు యాదిరెడ్డి మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకునే బాధ్యత ప్రతి హిందువుపై ఉందన్నారు. దేవాలయాల పరిరక్షణ హిందూ యువత భుజస్కంధాలపై ఉందని ఆయన తెలిపారు. శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ విశిష్టత నలు దిశలు చాటేందుకు ఇలాంటి భక్తి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ముక్కెర వంశపు రాజవంశీయులు రాజా రాంభూపాల్ తెలిపారు. శ్రీ కురుమూర్తి స్వామి గిరి ప్రదక్షణలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలం అని ఈ గిరి ప్రదక్షణలో పాల్గొన్న భక్తులకు ఆ పుణ్య ఫలాలు శ్రీ కురుమూర్తి స్వామి అనుగ్రహిస్తారని దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. కొండ దిగువన రాజ గోపురం ముందు నుంచి ప్రధాన మెట్ల మీదుగా వెళ్లి శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుని కొండ చుట్టూ భక్తి కీర్తనలు పాడుతూ జైశ్రీరామ్, శ్రీ కురుమూర్తి వాస గోవిందా నామస్మరణతో గిరి ప్రదక్షణ భక్తి పారవశ్యంతో జరిగింది. ఈ గిరి ప్రదక్షణలో మహిళా భక్తులు హుషారుగా పాల్గొన్నారు. భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పి, బజరంగ్ దళ్ నేతలు భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేద, వృద్ధ వితంతువులకు దుస్తుల పంపిణీ


నిరుపేద వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

**చిన్నచింతకుంట, డిసెంబరు 31 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలు లో ఎంబిడిఓ సెక్రెటరీ ఎస్.శేఖర్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధ వితంతువులకు దుస్తులను పంపిణీ చేశారు. స్థానిక చర్చ్ పాస్టర్ రెవ.ఎ.ఎస్.గిద్యోన్ వాక్య సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సింగిల్ విండో అధ్యక్షులు సి.సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి హాజరై నూతన సంవత్సర కేకును కట్ చేసి నిరుపేద వృద్ధ వితంతువులకు చీరలు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఆఖరి రోజున ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు నిరుపేదల మధ్యన జరుపుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు.ఈఅవకాశం కల్పించిన శేఖర్‌ను అభినందించారు. రాబోయే కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా జీవించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కో అప్షన్ సభ్యులు జి.జి.పౌల్ ,మహమూద్,దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీఅధ్యక్షులు ఎస్ వెంకటేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,ఎస్. సాలు,మల్లికార్జున్, వార్డ్ మెంబర్లు శివమ్మ, గౌస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తాటిపాముల సర్పంచ్, వార్డు సభ్యులు

**పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి**

**కాంగ్రెస్ పార్టీలో చేరిన 80 మంది బిఆర్ఎస్ నాయకులు**

**శ్రీరంగాపూర్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామ సర్పంచ్ శిరీష మద్దిలేటి, వార్డు సభ్యులు రేణుక,సురేష్,ఆంజనేయులు,అలివేలమ్మ,శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాములు యాదవ్ ఆధ్వర్యంలో వనపర్తి శాసనసభ సభ్యులు తూడి మెగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో స్థానం ఉంటుందని స్వేచ్ఛగా ఉండవచ్చునని ఎమ్మెల్యే మెగా రెడ్డి వారికి సూచించారు. సర్పంచ్ మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తాను సర్పంచుగా గెలుపొందాలని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నేడు పలువురు వార్డు సభ్యులతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు శిరీష మద్దిలేటి పేర్కొన్నారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని నేడు ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నా యని పేర్కొన్నారు.కాంగ్రెస్‌లో చేరిన 80 మంది బిఆర్ఎస్ నాయకులు తాటిపాముల గ్రామానికి చెందిన 80 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షులు వెంకటస్వామి, బాబు, చక్రవర్తి, వై.రాములుతో పాటు 80 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిలేటి,ఎన్ఎస్‌యుఐ బాలరాజు, ఎల్ల స్వామి కాంగ్రెస్ పార్టీలో పాల్గొన్నారు.


ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న సర్పంచ్, వార్డు సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు

## సాలార్‌నగర్ భూ ఆధార్ సర్వే పైలట్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయండి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్



సమీక్షలో మాట్లాడుతున్న మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 31 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సాలార్ నగర్ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన భూ ఆధార్ సర్వే పైలట్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామంలోని ప్రతి భూ యజమానికి సంబంధించిన భూమి వివరాలను స్పష్టమైన సరిహద్దులతో పాటు ఖచ్చితమైన అక్షాంశాలు, రేఖాంశాలతో గుర్తించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో భూ సర్వేపనుల పురోగతిని సమీక్షించిన ఆయన, సర్వే పనులను వేగవంతం చేయాలని, అమలు సమయంలో ఎదురయ్యే సమస్యలు లేదాఅభ్యంతరాలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) ఈ. నవీన్, అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే అశోక్, తహసీల్దార్లు, సర్వేయర్లు, తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాల వైపు విద్యార్థులు దృష్టి సారించాలి

**ఆత్మకూర్ డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో చదువు ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని విజయని గుర్తించి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపు దృష్టి సారించాలని ప్రగతి హై స్కూల్ కరస్పాండెంట్ ఎండి ఫయాజుద్దీన్ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. బుధవారం రోజు పాఠశాల ఆవరణలో నూతన సంవత్సర వేడుకలను విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యను మించిన ధనం లేదని ఈ విషయాన్ని విద్యార్థిని విద్యార్థులతో పాటుగా తల్లిదండ్రులు గుర్తించి విద్యార్థులకు ఉన్నత లక్షల వైపు దృష్టి సారించే విధంగా ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యానికి తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో విద్యార్థిని విద్యార్థులు మేధోసం భక్తిని పెంపొందించుకునే విధంగా పాఠశాల ఆవరణలో అన్ని రకాల సౌకర్యాలుకల్పించేందుకు తమ సంస్థఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంతో పాటుగా విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాకీ జట్ల ఎంపిక



ఎంపికైన హాకీ జట్టు

**మహబూబ్‌నగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించే సౌత్ జోన్, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ లో భాగంగా పాలమూరు యూనివర్సిటీ హాకీ పురుషుల జట్లను రెండు రోజులపాటు వనపర్తి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మైదానంలో పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ పూస రమేష్ బాబు ఆదేశాలతో నిర్వహించి హాకీ టీం ఎంపిక చేసినట్లు పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ వై శ్రీనివాసులు ఒక ప్రకటనతెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి పిజి సెంటర్ వైస్ ప్రిన్సిపాల్ డా. ఖాజా మైనుద్దీన్ హాజరై హాకీ క్రీడాకారులను ఉద్దేశించి క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి పాలమూరు యూనివర్సిటీ ఆలిండియా ఇంటర్సిటీలో పాల్గొనేటట్లు క్రీడాకారులు విజయం సాధించాలన్నారు. సిటీ నిర్వహించేటటువంటి సత్యభామ యూనివర్సిటీ, చెన్నై తమిళనాడులో జరిగే పోటీల్లో జనవరి 12 నుంచి 16 వరకు జరిగే పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హాకీ అసోసియేషన్ సెక్రెటరీ కుమార్, హాకీ కోచ్ సాగర్, కిరణ్ మన్యం పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు బి.నితిన్, ఎస్. మధు, అశోక్, డి.రాహుల్, ఎందివాకర్, ఎం.విజయ్, ఎన్.పరమేష్, కె.సంతోష్, ఏ.భరత్, కె.శంకర్, ఈ. మల్లేష్, ఏ.తేజ, బి.అర్జున్, బన్నీగౌడ్, జి.రాంబాబు, ఈ.నరేష్‌గౌడ్‌తో పాటు స్టాండ్ బైల్‌గా భాస్కర్‌నాయక్, సత్యప్రసాద్, పి.అశోక్‌లు ఎంపికైనట్లు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ తెలిపారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**దేవరకద్ర, డిసెంబరు 31 ప్రభాతవార్త:** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని కౌకుంట్ల మండల పూర్వ విద్యార్థులు గోవిందు, ఎండి రఫీ, వార్త రిపోర్టర్ యాకూబ్ అన్నారు. మక్తల్ మండలం గుడిగండ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పదవి విరమణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ భాగ్య రేఖ మేడం 1996 లో కౌకుంట్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటగా బాధ్యతలు చేపట్టారన్నారు. వారు 29 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తి ప్రస్థానంలో ఎందరో విద్యార్థులను జాతి గర్వించే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన భాగ్యరేఖ విధి నిర్వహణకు మించిన దేశసేవ లేదని, తపించి సమయపాలన, అంకితభావంతో విధులు నిర్వహించి, ఉపాధ్యాయ లోకానికిఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం పూర్వవిద్యార్థులుగోవిందు టీచర్, రఫీ, వార్త రిపోర్టర్ యాకూబ్, ఉపాధ్యాయులు వెంకటస్వామి, కలిసి భాగ్యరేఖనుశాలువాతో ఘనంగా సన్మానించారు.



పదవి విరమణ పొందుతున్న భాగ్యరేఖను పూర్వ విద్యార్థులు సన్మానిస్తున్న దృశ్యం

## ఘనంగా తెలంగాణ రాష్ట్రం మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అమరచింత డిసెంబర్31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం దేశాయ్ ప్రకాష్‌రెడ్డి స్వగృహంలో వివిధ రాజకీయ నాయకుల పార్టీల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దేశాయి ప్రకాశ్ రెడ్డి అమరచింత పట్టణంలో పాఠశాల, ఆస్పత్రులలో, మరుగుదొడ్లు, మంచినీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాగే వివిధ ఆస్పత్రులలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సౌజన్యరెడ్డి, వెంకట్‌రెడ్డి, అయూబ్ ఖాన్, ఎస్ ఏ రాజు, రాజేందర్ సింగ్, ఏకే వెంకటేశ్వర్‌రెడ్డి, ల్యాబ్ శ్యామ్, కలాం పాషా, రఫీ, జయసింహారెడ్డి, నరసింహారెడ్డి, జింక రవి, రాకేష్ గౌడ్, ఎర్ర సత్యనారాయణ, స్వామి, ఆదం, తదితరులు పాల్గొన్నారు.

## దళిత సర్పంచుకు ఘనంగా సన్మానం

**ఉప్పునుంతల, డిసెంబరు 31 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు నియోజకవర్గంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సర్పంచు శ్రీనివాసులును మాదిగ సామాజిక వర్గం ఘనంగా సన్మానించారు. విద్యావంతుడు, రాజకీయ శైలి, ప్రజాసేవే తమ లక్ష్యమని భావించిన చింత గాళ్ళ శ్రీనివాసులు ఉప్పునుంతల గ్రామ సర్పంచిగా గెలుపొందడం మాదిగ సామాజిక వర్గానికి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ప్రశ్నించే మహనీయుడని, రాజకీయ పరిజ్ఞానం కలిగిన వ్యక్తి కావడంతో కొన్ని శక్తులు వెంటాడినా పోరాడి సాధించి విజయకేతనం ఎగురవేసిన మహనీయుడని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గంలోని మాదిగ సామాజిక వర్గం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# యూరియాను వృథా చేయొద్దు

**అవసరానికి మించి ఉపయోగించొద్దు**
**యూరియా యాప్ ద్వారా బుక్ చేసుకోవాలి**
**మహబూబ్ నగర్ జిల్లా నోడల్ అధికారి బాలు నాయక్,**
**జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్**
**జడ్చర్ల రైతు ఆగ్రో సేవా కేంద్రం తనిఖీ**





బాదేపల్లి లోని ఆగ్రో రైతు సేవ కేంద్రం 2ను తనిఖీ చేస్తున్న జిల్లా నోడల్ అధికారి బాలు నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్

**జడ్చర్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం సంయుక్త సంచాలకులు, మహబూబ్ నగర్ జిల్లా నోడల్ అధికారి బాలునాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ బుధవారం జడ్చర్ల మండలం బాదేపల్లిలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం 2ను తనిఖీ చేశారు. ఆగ్రో రైతుసేవ కేంద్రంలో యూరియా కొనుగోలు వివరాలను, యూరియా బుకింగ్ విధానంను రైతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కలిగించారు. రైతులతో మాట్లాడుతూ యూరియా ను వృధా చేయొద్దు అని పంటలకు వేసేటప్పుడు మొక్క దగ్గర యూరియా వేసిన తర్వాత మట్టి కప్పినట్లు అయితే యూరియా ను మొక్క బాగా తీసుకుంటుందని తెలిపారు. అలాగే రైతులకు అవసరానికి మించి యూరియా వాడకూడదని, అవసరం మేరకు కొనుగోలు చేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 17610మంది రైతులు నేటివరకు 52545 యూరియా బ్యాగ్స్ ను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడం జరిగిందన్నారు. అందులో 46,193 బ్యాగ్స్ రైతులు కొనుగోలు చేయడం కూడా జరిగింది. ఇంకను 26,220 యూరియా బస్తాలు యాప్‌లో కొనుగోలు సిద్ధంగా ఉన్నాయిఅని తెలియచేశారు. రైతులు యూరియా విషయంలో ఎటువంటి ఆందోళన చెందకుండా యూరియా బుకింగ్ యాప్ ద్వారా కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకం తీసుకెళ్లాలని సూచించారు.

## పేటలో ఎమ్మెల్యే ఎవరో తెలియని పరిస్థితి

● బీజేపీ సీనియర్ నేత నాగురావు నామాజీ



మాట్లాడుతున్న బీజేపీ సీనియర్ నేత నాగురావు నామాజీ

**నారాయణపేట, డిసెంబరు31 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో ఎమ్మెల్యే ఎవరో కూడా ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొందని బీజేపీ సీనియర్ నాయకులు నాగు రావు నామాజీ తీవ్ర విమర్శలు చేశారు. ఎమ్మెల్యే లేకుండా, ఎంపీ లేకుండా ప్రభుత్వ అధికారులను కూర్చోబెట్టి సభలు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కనీసం జిల్లా కలెక్టర్ లేకుండానే డీఎంహెచ్‌ఓ సభల్లో పాల్గొనడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఎమ్మెల్యే లేని పరిస్థితిలో శివ కుమార్ రెడ్డి అధికారికంగా ఎలా ప్రసంగిస్తున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. పేట పట్టణంలో సుమారు 5 వేల మంది చిన్నపిల్లలు ఉన్నప్పటికీ సరైన వైద్యశాల లేకపోవడం ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడటమేనని ఆరోపించారు. వైద్యం కోసం ప్రజలు 15 కిలోమీటర్ల దూరంలోని వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. అయితే మరణించిన తర్వాత పోస్టుమార్టం కోసం మాత్రం నారాయణపేటకు తీసుకువస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆర్డీవో కార్యాలయంలో డబ్బులిస్తే ఏ పనైనా జరిగే పరిస్థితి ఉందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వానికి పేరు వస్తుందనే ఉద్దేశంతో చనిపోయిన వారి పెన్షన్లు తొలగించి, కొత్త పెన్షన్లు ఇప్పటివరకు ఇవ్వలేదని విమర్శించారు. ఉచిత రేషన్ పథకాలు మాత్రం బీజేపీ నేతృత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మాత్రమే ఆసుపత్రి తనిఖీలు జరుగుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం భయపెట్టి పనులు చేయించుకుంటోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ రతన్ పాన్ రెడ్డి, పోషల్ వినోద్ రఘువీర్ యాదవ్ లక్ష్మీ ్మ శ్యాంసుందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జీఓ 252పై అసెంబ్లీలో గళం వినిపించాలి

### - మంత్రి వాకిటి శ్రీహరికి టీయుడబ్ల్యూజే హెచ్143 వినతి



మంత్రి వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేస్తున్న టీయుడబ్ల్యూజే హెచ్ 143 నాయకులు

**నారాయణపేట, డిసెంబరు 31 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై జీఓ 252ను సవరించాలని, ఈ అంశంపై అసెంబ్లీలో గళం వినిపించాలని కోరుతూ టీయుడబ్ల్యూజే హెచ్143 నారాయణపేట జిల్లా నాయకులు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరికి బుధవారం వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో టీయుడబ్ల్యూజే హెచ్143 జిల్లా అధ్యక్షులు కె. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ వినతి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 252 కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13 వేల మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోయే ప్రమాదం ఉందని మంత్రికి వివరించారు. గతంలో అమలులో ఉన్న నిబంధనల ప్రకారమే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసేలా జీవోను సవరించాలని కోరారు. ఫీల్డ్ జర్నలిస్టులతో పాటు డెస్క్ జర్నలిస్టులకు కూడా సమానంగా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడిటేషన్ల జారీలో విధిస్తున్న కోతలను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మంత్రి వాకిటి శ్రీహరి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి జర్నలిస్టులకు న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, టీయుడబ్ల్యూజే హెచ్ 143 నాయకులు శ్రీధర్, నర్సింహా, సంతోష్, తిరుపతి, తాటి మధూసూధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కల్వకుర్తి వాసవి క్లబ్ కేసిజిఎఫ్ కల్వకుర్తి, వాసవి వనిత క్లబ్ కల్వకుర్తి 2026 నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరి రమేష్‌బాబు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ సెక్రటరీ కల్వ హరికృష్ణ, క్యాబినెట్ ట్రెజరర్ చిదిరె శ్రీనివాసులు, డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జి కలిమిచర్ల గోపాల్, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ చిగుళ్లపల్లి శ్రీధర్, క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ గుగ్గిళ్ళ శంకర్, జోన్ చైర్మన్ బాదం రాఘవేందర్, దాచేపల్లి మనోహర్‌లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. 2026 సంవత్సరానికి నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు బాదం హరీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఈరోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ముఖ్య అతిథి జూలూరి రమేష్ బాబు క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గోవిందు సంతోష్, కోశాధికారి మాచిపెద్ది రవికుమార్, వనిత క్లబ్ అధ్యక్షురాలు బాదం సాయి లక్ష్మి, ప్రధాన కార్యదర్శి గోవిందు మోనిక, కోశాధికారి మాచిపెద్ది కల్పన, ఆర్యవైశ్య సంఘం కల్వకుర్తి మండల అధ్యక్షులు గంధం కిరణ్ ప్రసాద్, అవోప అధ్యక్షులు కలిమిచర్ల రాఘవేందర్, కల్వ రమేష్, పిఎస్ఎన్ గుప్తా, గుబ్బ కిషన్, గుబ్బ ప్రభాకర్ మరియు వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామస్తులు తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్



భూక్య నవీన్‌ను శాలువాతో సత్కరిస్తున్న సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్

**లింగాల, డిసెంబరు 31 ప్రభాతవార్త:** గ్రామస్తులు తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాయవరం సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాయవరం గ్రామానికి నూతనంగా వచ్చిన పోస్ట్ ఆఫీసర్ భూక్య నవీన్ సాధారణంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. అదే విధంగా గతకొన్ని సంవత్సరాలుగా ఇక్కడ పని చేసిన పోస్ట్ బాలును శాలువాతో సత్కరించి గ్రామస్తుల తరుపున ఇక్కడ సేవలు గాను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేతావత్ జ్యోతి, మాజీ సర్పంచ్ నీలమ్మ, మాజీ ఉపసర్పంచ్ శివయ్య, మాజీ ఎంపిటిసి మోహన్ రెడ్డి, గ్రామస్తులు కేతావత్ రాజు, బైకని రాములు, శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యం

**జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి**
**పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే**



పిఆర్‌టియు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

**రాజాపూర్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యమిస్తుందని జడ్చర్ల శాసనసభ్యులు జనుంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. బుధవారం రాజాపూర్ మండల కేంద్రంలో పిఆర్‌టియు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తూ విద్యాశాఖలోని అన్ని సమస్యలను ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తోందని తెలిపారు. తెలంగాణ విద్యా కమిషన్ ద్వారా పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యాంబాబు, భూపతి సింగ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్, నవాబుపేట మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్ సుందర్ రెడ్డి, రామకృష్ణ, కోశాధికారి భీమ్ రెడ్డి, వాసుదేవుడు, అంజమేయులు, సునీల్, రాజాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర, డిసెంబరు31 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే వెల్లడించారు. కొత్త ఏడాది సందర్భంగామీ అందరి సహకారంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నాం. అభివృద్ధిలో రాష్ట్రం అగ్రభాగాన ఉండాలి అన్నది మన ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి పౌరుడి ఆకాంక్షాలు నెరవేరాలని, ప్రతి ఇంట వెలుగులు నిండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో శుభ సుఖసంతోషాలు నింపాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆకాంక్షించారు.

## ఉప కారవేతనాల దరఖాస్తుల గడువు పొడిగింపు

**మహబూబ్‌నగర్, డిసెంబరు31 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం 2025,26 విద్యా సంవత్సరంకు ఉపకార వేతనాల దరఖాస్తు చేసుకొనుటకు మార్చి 31 వరకు గడువు పొడిగించడం జరిగిందని ఉప సంచాలకులు (ఎస్‌సిడిడి) డీ.సునీత ఒక ప్రకటనలో తెలిపారు. కావున వివిధ కళాశాలలో వివిధ కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్.సి/ఎస్.టి/బీసీ/మైనారిటీ విద్యార్థులు (ఫ్రెష్, రెన్యూవల్) ఉపకారవేతనాలు పొందేందుకు ఈపాస్ హెచ్‌టిటిపి// తెలంగాణ ఈపాస్.సిజిజి.జిఓవి.ఇన్ నందు దరఖాస్తు చేసుకోగలరని డీ.సునీత ఉప సంచాలకులు(ఎస్‌సిడిడి) కోరారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్ తమ విద్యార్థులకు ఈ సమాచారం తెలియజేసి వారిచే ఈపాస్ వెబ్ సైట్‌లో ఉపకార వేతనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేలాప్రత్యేక చొరవ తీసుకోవాలని షెడ్యుల్డ్ కులాల అభివృద్ధిశాఖ మహబూబ్‌నగర్ జిల్లా ఉప సంచాలకులు తెలిపారు.

## వికలాంగుల సమస్యలను పరిష్కరిస్తాం



**నారాయణ పేట, డిసెంబరు31 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ రేణుకభరత్ పాల్గొని మాట్లాడారు. వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వికలాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని అన్నారు. గ్రామ స్థాయిలో వికలాంగుల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు పంచాయతీ పరంగా పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, జోగిని పోరాటసమితి అధ్యక్షులు హాజమ్మ, వికలాంగుల అధ్యక్షులు నగేష్‌గౌడ్, అనీస్ ప్రజాప్రతినిధులు, అధికారులు, వికలాంగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పేట జిల్లా బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ కన్వీనర్‌గా రాజశేఖర్ ముదిరాజ్

**నారాయణపేట, డిసెంబరు31 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ముఖ్య ప్రతినిధుల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బీసీ–ఎస్సీ–ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డా. విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో పేట జిల్లా బీసీ–ఎస్సీ–ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్‌గా అడ్వకేట్ రాజశేఖర్ ముదిరాజ్‌ను నియమించారు. అలాగే కో–కన్వీనర్‌గా బలిజ వీరేష్‌ను నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా డా.విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ నూతన సంవత్సరం 2026 జనవరి నుంచి బీసీ–ఎస్సీ–ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో 90 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. ఈ పోరాటంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు, విద్యార్థులు, యువతఅందరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లాలో జేఏసీని మరింత బలోపేతం చేసి పూర్తి స్థాయి కమిటీ నిర్మాణం చేపట్టాలని సూచించారు. న్యాయ పోరాటంలో కూడాభాగస్వాములై బీసీ–ఎస్సీ–ఎస్టీలకు రాజ్యాధికారం సాధించేందుకు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు హరప్ప, గువ్వల శివరాజ్, డేవిడ్, మల్లికార్జున్, ఈశ్వర్, దశరథ్, నాయి బ్రాహ్మణ ఆంజనేయులు, నరేష్ ముదిరాజ్, అనిల్, వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**మక్తల్ టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలో ఈ నెల 9న కర్ని ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ 14 సంవత్సరాల లోపు బాల బాలికల ఎస్‌జీఎఫ్ అండర్ 14 ఖోఖో క్రీడా పోటీలలో నారాయణపేట జిల్లా జట్టు తరపున పాల్గొని ఉత్తమప్రతిభ కనబరిచి, జెడ్పిహెచ్‌ఎస్ కర్ని పాఠశాల విద్యార్థులు అరవింద్, బి.రేవతి, రాధిక 69వ ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఖోఖో క్రిడలకుఎంపిక అయ్యారని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, పిడి రూప తెలిపారు. రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 31నుండి జనవరి 2 వరకు, వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం సెయింట్ మార్క్స పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీ లలో పాల్గొంటారని బి.రూప తెలిపారు. రాష్ట్రస్థాయిఖోఖో పోటీలకు ఎంపికైన బాలబాలికలను, అందుకు శ్రమించిన ఫిజికల్ డైరెక్టర్ బి.రూపను రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాఘవరెడ్డి, గ్రామ సర్పంచ్ దండురాధ, నేతికృష్ణమూర్తి, అడ్వైజర్ బి.గోపాలం, విలి యం, హెచ్‌ఎం వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు అభినందించారు.

## మా ప్లాట్లు మాకు ఇప్పించండి



**దేవరకద్ర, డిసెంబరు31 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో 1982 సంవత్సరంలో 57 మంది పేదలకు గతంలో ఇండ్ల పట్టాలు జారీ చేశారని, కానీ స్థలాలు చూపించి కేటాయించలేదని ఓసిలకు, మైనార్టీల లబ్ధిదారులు బుధవారం తమకు కేటాయించిన స్థలాలలో సమావేశం నిర్వహించారు. మా ప్లాట్‌లకు సర్వే చేసి చూపించాలని కోరుతూ ఈ సమావేశం జనవరి రెండో తేదీన కౌకుంట్ల మండల శివాలయం దగ్గర సమావేశం ఉంటుందని ఇట్టి ప్లాట్ల లబ్ధిదారులు ఈ సమావేశంలో పాల్గొని, తమ సలహా సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంబశివుడు, అబ్దుల్ జాంగిర్, కేబీఆర్ గౌడ్, కృష్ణమూర్తి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ఎమ్మెల్యే యెన్నం దంపతులు



తిరుమల తిరుపతిలో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే యెన్నం దంపతులు

**మహబూబ్‌నగర్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** పవిత్ర వైకుంఠ ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలో కొలువై ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్‌తో.. కలిసి స్వామివారి దివ్య సన్నిధిలో లోక కల్యాణార్థం, ప్రజా శ్రేయస్సు కోసం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారి అనంత కృపతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు ఉండాలని, ఆరోగ్యం, ఐశ్వర్యం ప్రతి ఇంటా వెలుగులు విరజిల్లాలని ఆకాంక్షి ంచారు. అలాగే మహబూబ్‌నగర్ నియోజక వర్గం విద్య, వ్యవసాయం, ఉపాధి, మౌలిక సదుపాయాల రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించి, ప్రజలు గౌరవప్రదమైనజీవితంగడపాలని శ్రీవారి పాదాల చెంత మనస్ఫూర్తిగా వేడుకున్నట్లు తెలిపారు. శ్రీవారి దివ్యదర్శనం అనంతరం, ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ, స్వామివారి ఆశీస్సులతో మరింత బాధ్యతాయుతంగానియోజకవర్గఅభివృద్ధికికృషిచేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

## పోటీచేసిన అభ్యర్థులు ఖర్చుల వివరాలు తెలియజేయాలి

**వెల్దండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులు ఖర్చుల వివరాలు తెలియజేయాలని ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులు తమ తమ ఎన్నికల ఖర్చు వివరాలను జనవరి 2వ తేదీ లోపు మండల ప్రజాపరిషత్ కార్యాలయం వెల్దండ యందు సూపరింటెండెంట్ మోహన్‌లాల్‌కు అందజేయలని పోటీ చేసిన అభ్యర్థులందరూ సహకరించాలని కోరారు.

## జీవాలకు నట్టల నివారణ మందులు తప్పనిసరి



నట్టల నివారణ మందులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందులను వేయించినట్లయితే బలిష్టంగా ఉంటాయని పశు వైద్యాధికారి శ్యాంసుందర్ అన్నారు. మండలంలోని బండోన్‌పల్లి, రాఘాయిపల్లి, శంకర కొండ తండా మండల పశువైద్యం ఆధ్వర్యంలో బుధవారం మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ కార్యక్రమాన్ని సర్పంచులు సంగీత శేఖర్ రెడ్డి, ఇస్లావత్ రవీందర్, సామ వెంకటయ్యలు ఆయా గ్రామాలలో పశువైద్యాధికారి శ్యాంసుందర్‌తో కలిసి ప్రారంభించి నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అల్వాల్, కొండల్, మల్లేష్, సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, పనిందర్‌రెడ్డి, తిరుపతయ్య, మొగులయ్య, సాయిబాబా, బాలు, విజేందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పోలీసులు విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించవద్దు

### ఊర్కొండ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ వెంకట్ రెడ్డి



రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

**ఊర్కొండ, డిసెంబర్31 ప్రభాతవార్త:** పోలీసులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని కల్వకుర్తి డీఎస్పీ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఊర్కొండ పోలీస్ స్టేషను డీఎస్పీ వెంకట్ రెడి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను, పాత నేరస్తుల వివరాలను స్థానిక ఎస్ఐ కృష్ణదేవను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. నూతన సంవత్సర వేడుకల వేల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా చూడాలన్నారు. డీఎస్పీ వెంట సిఐ నాగార్జున, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కుక్కల స్వైర విహారం

### బాలికపై దాడి.. తీవ్రంగా గాయాలు

**నారాయణపేట, డిసెంబరు31 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల కేంద్రంలోని గాంధీనగర్ వీధికి చెందిన బుడపోల అక్షితపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన బుధవారం జరిగింది. బాలిక ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో దవడ, నోటి భాగంలో తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన బాలికను వెంటనే ఉట్కూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ ప్రథమచికిత్స అనంతరం నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. గాయాల తీవ్రతఎక్కువగా ఉండటంతో వైద్యుల సూచన మేరకుమెరుగైన చికిత్స కోసం మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఇటీవల కుక్కల స్వైరవిహారం పెరిగిపోయిందని గ్రామస్తులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. రోజు ఎక్కడో ఒకచోట మనుషులు, పశువులపై కుక్కలుదాడి చేసి గాయపరుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. కుక్కల దాడుల నుంచి ప్రజలను, పశువులను రక్షించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డ చిన్నారి

## దేవరకద్ర, కౌకుంట్ల మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### దేవరకద్ర ఎస్సై నాగన్న



**దేవరకద్ర, డిసెంబరు 31 ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అసాంఘిక, అనుచిత అనుమతులు లేని, కార్యక్రమా లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని దేవరకద్ర ఎస్సై బి. నాగన్న అన్నారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా బంధుమిత్రులతో కలిసి, ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం కౌకుంట్ల దేవరకద్ర మండల ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలు అందుకొని అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దేవరకద్ర ఎస్సై నాగన్న ఆకాంక్షిస్తూ, దేవరకద్ర, కౌకుంట్ల, మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్

- నిర్మాణ పనులు వేగవంతం చేయాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



పాఠశాల నిర్మాణ పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వంగూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** అధునాతన సౌకర్యాలతో, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధి, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి దేశంలోనే మన జిల్లా ఒక మోడల్‌పబ్లిక్ స్కూల్‌గాఏర్పాటు చేసేలా కృషి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం వంగూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధి పనులపై అధికారులు పాఠశాల అభివృద్ధి కమిటీతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు రాష్ట్రంలోని ప్రథమంగానాగర్‌కర్నూల్ జిల్లా వంగూరుమండల కేంద్రంలో నర్సరీ నుంచి ఇంటర్ వరకు క్యాంపస్ విద్యాలయంగా, వంగూరు మండల పరిధిలోని పోల్కంపల్లిలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25 కోట్ల రూపాయలతో నిర్మించే అధునాతన భవనాలను కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోని నిర్మించడం అత్యంత ప్రత్యేకమైన విశేషంగా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ మోడల్ స్కూల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందుకు అనుగుణంగానేపనులు వేగవంతం చేసి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు మండల కేంద్రంలో 10 ఎకరాల్లో రూ.12.5 కోట్లతో అన్ని హంగులు, డిజైన్లతో భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో చదివే పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన భోజనం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అందించే విద్యను అందించేలా నిర్మిస్తున్న పాఠశాలల్లో అభివృద్ధి కమిటీ సభ్యులుగా పనిచేయడం అభినందనీయమని కలెక్టర్ చెప్పారు. అభివృద్ధి కమిటీ సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో వినియోగించి, ఏలాంటి లాభపక్షకు లోను కాకుండా మంచి ఆలోచనతో పనిచేయాలని, కలెక్టర్ కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే వాటిని కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కృషిచేసి ఈ ప్రాంతానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, నిస్వార్థంతో పని చేసిన కమిటీ సభ్యులకు జిల్లా యంత్రాంగం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని వారిని రాష్ట్ర, జిల్లాస్థాయిలో సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి ఇసుక ఇబ్బంది కలకూడదని వంగూరు, పోల్కంపల్లిలో కొనసాగుతున్న నిర్మాణాల వద్ద ఇసుకను డంపింగ్ చేయడం జరిగిందని, నిర్మాణాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ చేసిన డిజైన్ రూపంలోనే నిర్మాణాలు జరగాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధికి ప్రతి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించాలని ప్రతి మాసంలో ఒక సమావేశానికి కలెక్టర్ గా తను లేదా అదనపు కలెక్టర్ హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ స్కూల్ ఏర్పాటుతో వందశాతం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, ఇప్పటికే పలువురు తల్లిదండ్రులు రూ.లక్షలు వెచ్చించి కల్వకుర్తి, హైదరాబాద్లోని ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారు. ఈ పాఠశాల త్వరగా ఏర్పాటు చేస్తే వంగూరుతో పాటు అచ్చంపేట, ఉప్పునుంతల, డిండి, చారకొండ, వెల్దండ తదితర మండలాల నుంచి వచ్చే విద్యార్థు సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని, అప్పుడు దేశం, రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుండి అనేకమంది వచ్చి ఈ పాఠశాలను పరిశీలిస్తారని ఇది ఒక మోడల్‌గా రూపుదిద్దుకుంటుందని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి నిధుల కొరత లేదని, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. అంతకుముందు వంగూరులో తెలంగాణ పబ్లిక్ స్కూల్ డిజైన్ ను, కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పోల్కంపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న నర్సరీ నుండి పదవ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనుల వివరాలను కలెక్టర్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, తాహసిల్దార్ మనోహర్, ఎంపీడీవో బ్రహ్మాచారి, మండల విద్యాధికారి మురళి మనోహర చారి, పాఠశాల నోడల్ ఆఫీసర్ నర్సిరెడ్డి, ఏఈ కోటేశ్వరరావు, వంగూరు సర్పంచ్ పురుగుల యాదయ్య, తెలంగాణ పబ్లిక్ స్కూల్ కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలరాజ్ యాదవ్ పాడె మోసిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

### పార్టీ నేత పట్ల తన నిబద్ధతను చాటుకున్న ఎమ్మెల్యే

### సంతాప సూచకంగా జడ్చర్లలో బర్త్ డే వేడుకలు రద్దు



జడ్చర్లలో బాలరాజ్ యాదవ్ పాడె మోస్తున్న అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త :** నిత్యం ఏదో ఒక ప్రత్యేకతతో తన విశిష్టతను చాటుకునే జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తన పుట్టిన రోజున ఒక కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకుని పాడె మోసి ఆయనకు తుది వీడ్కోలు పలికారు. కాంగ్రెస్ నేత మృతికి సంతాప సూచకంగా జడ్చర్లలో తన బర్త్ డే వేడుకలను కూడా రద్దు చేసుకోవడం ద్వారా తనకు పుట్టినరోజు వేడుకల కంటే పార్టీ నేతలు, కార్యకర్తలే ముఖ్యమని చాటారు. వివరాల్లోకి వెళ్తే ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జన్మదినం బుధవారం డిసెంబర్ 31న కాగా ఈ సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడానికి జడ్చర్లలో పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేసారు. అయితే జడ్చర్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేత బాలరాజ్ యాదవ్ రెండు రోజుల క్రితం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. గతంలో జడ్చర్ల ఎంపీటీసీగా వరుసగా మూడుసార్లు గెలుపొంది హ్యాట్రిక్ సాధించిన బాలరాజ్‌యాదవ్ మరణంతో 31వ తేదీన ముందుగా నిర్ణయించిన అధికారిక కార్యక్రమాలన్నింటినీ అనిరుధ్ రెడ్డి రద్దు చేసుకున్నారు. 31వ తేదీ బుధవారం రోజునే బాలరాజ్ యాదవ్ అంత్యక్రియలు జరుగుతుండటంతో నేరుగా హైదరాబాద్ నుంచి జడ్చర్ల చేరుకున్న అనిరుధ్ రెడ్డి బాలరాజ్ యాదవ్ శవయాత్రలో పాల్గొనడంతో పాటుగా ఆయన పాడెను మోసి ఆయన పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. తన పుట్టిన రోజు అని కూడా ఆలోచించకుండా అనిరుధ్ రెడ్డి పాడె మోయడం కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల పట్ల ఆయనకు ఉన్ననిబద్ధతకు నిదర్శనమని ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలరాజ్ యాదవ్ పార్టీకి, ప్రజాసేవకు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఆయన మృతి పార్టీకి, నియోజకవర్గానికి తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యకర్తలంటే తనకు కుటుంబ సభ్యుల్లాంటివారని, వారి కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తాను తోడుగా ఉంటానని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు.

# సర్పంచులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి











మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌రెడ్డి ,భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

ఫించను నెలనెలా అందుతుందని ఎమ్మెల్యేకు వందనం చేస్తున్న వృద్ధురాలు

(మొదటి పేజీ తరువాయి)

తమ పార్టీ నాయకులు, కార్యకర్తల జోలికొస్తే తాటతీస్తానని ఎమ్మెల్యే జీఎంఆర్ హెచ్చరించారు. తమ ప్రభుత్వం మేజర్ గ్రామ పంచాయతీలకు రు.10లక్షలు, మైనర్‌గ్రామపంచాయతీలకు రు.5లక్షల నిధులు కేటాయిస్తుందని తెలిపారు. ఎన్నికల ముందు ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని వార్డుల సమస్యలు పరిష్కరించేందుకు సర్పంచులు, వార్డు సభ్యులు, ఉపసర్పంచులు ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చేందుకు కృషి చేయాలని, గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రభుత్వమిచ్చిన నిధులతో పాటు ఎమ్మెల్యే నిధుల నుంచి ఆర్థిక సహాయమందిస్తానని ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రకటించారు. గత పదేళ్ల రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని పందికొక్కుల్లా దోచుకున్నారన్నారని విమర్శించారు. కృష్ణా జలాలను ఆంధ్రాకు తరలించి, ప్రస్తుతం పాదయాత్రల పేరిట దొంగనాటకాలాడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలోని దాదాపు 134గ్రామ పంచాయతీలకుగాను దాదాపు 100గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచులే ఉన్నారని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మార్చేందుకు కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం యత్ని స్తోందని సర్పంచుల సమ్మేళన, సన్మానసభకు హాజరైన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. ఇదివరకు ఉపాధి హామి పనులకు పూర్తిశాతం నిధులు కేంద్రమే భరించేదని, ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ సర్కార్ 60శాతం కేంద్రం, 40శాతం నిధులు రాష్ట్రాలు భరించాలనే కొత్త నిబంధన తెస్తోందని పేర్కొన్నారు.

గ్రామాల్లో సర్పంచులే ప్రథమపౌరులే కాబట్టి గ్రామాలను అభివృద్ధి పరిచే కనీస బాధ్యత సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులదేనని సంజీవ్‌ముదిరాజ్ స్పష్టం చేశారు. సర్పంచులపై నమ్మకముంచి ఓటు వేసిన వార్డు ప్రజలకు సర్పంచులు కృషిచేయాలని సూచించారు. దేశంలో చెక్‌పవర్ అధికారం రాష్ట్రపతి తర్వాత ఒక్క సర్పంచే ఉందన్న సంగతి ప్రతి సర్పంచి గుర్తించుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలనే దేవాలయాల్లో సర్పం చులు పూజారుల్లా పని చేయాలని అన్నారు. పార్టీలో ఉంటూ పార్టీకి వెన్నుపోటు పొడిచే నాయకులు, కార్యకర్తల్ని ఉపేక్షించేదిలేదని డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో మహిళలకు తగిన ప్రాధాన్యతనిచ్చిందని, సర్పంచులుగా గెలిచిన మహిళలు తమకిచ్చిన అవకాశాల్ని సద్వి నియోగం చేసుకుని తమ గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని సమ్మేళన, సన్మాన కార్యక్ర మానికి హాజరైన జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల్నికోరారు. పల్లెలు, గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామ అభ్యుదయంలో సర్పంచులదే కీలకపాత్ర ఉంటుందని కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిఅన్నారు. సర్పంచులుగా ఎన్నికల్లో ఓడిపోయిన నాయకులు, కార్య కర్తలకు గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం చేసి వారికి ఎమ్మెల్యే తగిన గుర్తింపు ఇవ్వాలని కేసిరెడ్డి ఎమ్మెల్యే జీఎంఆర్‌ను కోరారు. తన ఉత్తమ సేవలతో దేవరకద్ర నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలోనే మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్‌కు రానున్న రోజుల్లో మంత్రి పదవీ దక్కడం ఖాయమని కార్యక్రమానికి హాజరైన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలు(భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల)కు చెందిన సర్పంచులు మలిశెట్టి వెంకటేష్(కొత్తమొల్గర), జి మాసగౌడ్(కప్పెట), బి నాగరాణి(కరివెన), ఆనంద్‌రెడ్డి (పోతులమడుగు), తాళ్లగడ్డ సంజీవరెడ్డి(హస్నాపూర్), జమాల్‌పూర్ రమేష్(వెల్కిచర్ల), ధశరథ్(అడ్డాకుల), రాజు(రాచాల), వెంకటేశ్వరమ్మ(పోల్కంపల్లి), కమలమ్మ(కొమ్మిరెడ్డిపల్లి), రాంచందర్(నిజాలాపూర్), పవన్‌కుమార్‌రెడ్డి(సంకల్‌మద్ది), మహిందర్(మూసాపేట), రవిరాచారి(వేముల)లతోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్నాథం, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు నాగిరెడ్డి, అడ్డా కుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, మూసాపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శెట్టిశేఖర్, దేవరకద్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు శమి హర్షద్‌లు ప్రసంగించగా, మండలమహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కెంద్యాల పద్మ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి, ఎస్టీసెల్ అధ్యక్షుడు హరియానాయక్, మశ్చేందర్, కెంద్యాల నరేందర్, బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, వడ్డె శ్రీనివాసులు, ఎర్రవాపు నర్సింహులు, పల్లెరాంరెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

అతికించాలని, ఆర్టీసీ బస్టాండ్లలో, రైల్వే స్టేషన్ల దగ్గర తదితర రద్దీ ప్రదేశాల్లో పోస్టర్లు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సినిమా థియేటర్లలో అవగాహన ప్రకటన రీల్స్ ప్రదర్శించాలని పోలీసు శాఖను సూచించారు. గోడపత్రాలు, పాంప్లెట్ల పంపిణీ ద్వారా జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాల వ్యసన ప్రమాదాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ. ఎన్. బి. రత్నం, ఎక్సైజ్ ఏఈ ఎస్. నర్సింహ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిని కౌసర్‌జహాన్, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, తదితరులు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డాటా ఎంట్రీ ఆపరేటర్‌పై కేసు నమోదు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతుందని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆయన గోపాల్ దిన్నె గ్రామంలోని వరికొనుగోలు కేంద్రాలకు వెళ్లి వడ్లను తేమ శాతం పరిశీలించారు. రైతుల వి వడ్లు కాంట్రా కాకుండా ఆపదని వెన్వెంటనే కాంత అయిన వడ్లను లారీలకు ఎత్తి క్వాంటిటీ ఇచ్చిన రైస్ మిల్లులకు పంపగలరని ఆయన మహిళా సంఘాల వారికి ఆదేశించారు. ఈయన వెంట డిఆర్డిఏ అధికారులు మరియు వీపనగండ్ల తహసిల్దార్ వరలక్ష్మి ఏపీఎం మద్దిలేటి ఏపీఎం రామ్ బాబు డీఎస్ఓ అధికారి ఉన్నారు. ఆ గ్రామ ఉపసర్పంచ్ వెంకటయ్య వార్డ్ మెంబర్స్ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వనపర్తి దొడ్ల బాల్రెడ్డి ఆ గ్రామం మాజీ సర్పంచ్ కురుమయ్య రైతులు ఉన్నారు.

## యువకుడి అదృశ్యం : కేసు నమోదు

**దామరగిద్ద, డిసెంబరు 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గ్రామానికి చెందినటువంటి జూలు ఆనంద్ తండ్రి భగవంతు (24) అతని భార్య లక్ష్మి కి మధ్య కొన్ని గొడవలు రావడంతో అతని భార్య తన తల్లిగారి ఊరైన రేణివట్ల గ్రామానికి వెళ్లిపోవడంతో, తేదీ: 03.10.2025న అతని అత్త వారి గ్రామమైనటువంటి రెనివట్ల గ్రామానికి వెళ్లి తన భార్య అయిన లక్ష్మిని తీసుకువస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఆరోజు రాత్రి అయినా కూడా ఇంటికి తిరిగి రాకపోవడంతో బుధవారం వరకు కూడా అన్నిచోట్ల వెతికి అతని ఆచూకీ లభించకపోవడంతో బుధవారం అతని తండ్రి తండ్రి బాలప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు దామరగిద్ద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## కోటి ఆశలతో కొత్త ఏడాదిలోకి..

(మొదటి పేజీ తరువాయి)

టెలిఫోన్ సమాచారాల ద్వారా శుభాకాంక్షలు తెలుపుకునేవారు. అంతకు మునుపు వారం రోజుల ముందు నుంచే గ్రీటింగుల పంపే క్రమంలో పోస్టాఫీసులు కిటకిటలాడేవి. ఇప్పుడా పరిస్థితి లేదు. ఇక అతిథులను, పెద్దలను కలుసుకునే క్రమంలో పుష్పగుచ్చాలు, పండ్లు, స్వీట్లు అందజేసుకోవ డం ఆనవాయితీగా సాగుతోంది. కేక్ కటింగ్ షరా మామూలే. ఈ క్రమంలో పండ్లు, స్వీటు దుకాణాలు, బేకరీలు, రంగులు విక్రయించే షాపులు సందడిగా కనిపించాయి. ముందస్తు ఆర్డర్లతో వ్యాపారులు బిజీబిజీగా మారారు. నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా జనం మనసుల్లో మెలిగే ఆశలు, ఆకాంక్షలు, కొత్తకొత్త ఆలోచనలు ఆచరణాత్మకం కావాలని, మంచి ఫలితాలను ఇవ్వాలని, ముఖ్యంగా పుట్టెడు సమస్యలతో సతమతమవుతున్న రైతులు, ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు, చిరు వ్యాపారుల కష్టాలు తీరాలని, అందరికీ మేలుజరగాలని, మంచి ఆరోగ్యం సిద్ధించాలని ఆకాంక్షిద్దాం.. రైతులకు మరింత మేలుచేసేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలని, అన్నదాతలకు ప్రకృతి కూడా సహకరించాలని కోరుకుందాం.

